రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



సూర్యాపేట : క్యాబ్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ, పోలీస్ సిబ్బంది



నాగారంలో డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ, పోలీస్ సిబ్బంది

సూర్యాపేట : రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక ప్రాణమైన మనం కాపాడు కోగలగాలని జిల్లా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అధికారి సురేష్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సూర్యాపేటలో మంగళవారం క్యాబ్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. రోడ్డు సిగ్నల్స్‌ను పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ జయప్రకాష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోటాచారి, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

అర్వపల్లి : రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అర్వపల్లి ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అర్వపల్లి వైజంక్షన్‌లో మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలపై వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం. రాములు, రమణ, కాంగ్రెస్ మండల నాయకుడు బైరబోయిన మహేశ్, దేవస్థాన మాజీ చైర్మన్ సీహెచ్.విద్యాసాగర్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

మద్దిరాల : వాహనదారులు అతి వేగంగా వెళ్లడం ప్రమాదకరమని ఎస్ఐ వీరన్న అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రయాణికులు, వాహనదారులు పాల్గొన్నారు.

నాగారం : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా నియమాలపై డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబంధనలను అతిక్రమించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వల్క వెంకన్న, వీరన్న, సైదులు, రాము, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



అర్వపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



మద్దిరాలలో..

క్లుప్తంగా

మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో 100సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులు ఫిబ్రవరి 28వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 13న ఉదయం 6వ తరగతి వారికి, మిగతా వారికి మధ్యాహ్నం సమయంలో పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9492362945, 9398109152 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని ఆదర్శ(మోడల్) పాఠశాలలో ప్రవేశాలకు ఫిబ్రవరి 28 లోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆరవ తరగతిలో 100 సీట్లు, మిగిలిన తరగతులలో మిగిలిన సీట్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉంటుందని ఆయన తెలిపారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం సూర్యనాయక్‌తండాలో బుధవారం నుంచి ఈ నెల 14 వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నూ ర్యానాయక్‌తండా యువకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 10,016, ద్వితీయ బహుమతి రూ. 7,116 ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి 7569910205, 939285176, 9346290281 సెల్ నంబర్లలో పేర్లు నమోదు చేసుకొని వివరాలకు సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దామోదర్ రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ నాయకుడు సర్వోత్తమ్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో మండల కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాకి కృపాకర్ రెడ్డి, గోపగాని సత్యం, గుగులోతు లింగయ్య, కొప్పుల శేఖర్ రెడ్డి, కరుణాకర్, పల్సి పాల వెంకన్న, యాదయ్య పురుషోత్తం, మధు, వెంకట్ రెడ్డి, రామనర్సు పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరిక

నాగారం : వర్ధమానుకోట గ్రామానికి చెందిన గంట పెద్ద మల్లయ్య, గంట మల్లయ్యలు ఏకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏకేఎంఎస్ నాయకులు జానాల సోమేలు, వీరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నూతనకల్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై ఈ నెల 11న హైదరాబాద్‌లోని లాగార్ ఆడిటోరియంలో నిర్వహించే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యుడు మిర్యాలగుడెం రామ్మోహన్, రాష్ట్ర కోశాధికారి చింత జాన్‌విల్సన్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘీభావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు పిడమర్తి వీరయ్య, ఇరుగు సోమయ్య, బాలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై అవగాహన



నాట్లు వేస్తున్న విద్యార్థినులు

ఆత్మకూర్(ఎస్) : విద్యార్థులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పద్ధతులు, మందుల పిచికారీ లాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని ఒకేషనల్ ట్రైనర్ దాసియాల్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ ఒకేషనల్ అగ్రికల్చర్ విద్యార్థులతో పాటు సాధారణ విద్యార్థులు మంగళవారం వరి నాట్లు వేసి వ్యవసాయ పద్ధతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ దాసియాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు భూతం యాదగిరి, రమేష్, లక్ష్మి, విజయ నిర్మల, హెస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.30 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న పనులు, అమృత్ పథకం కింద రూ.30 కోట్లతో కొనసాగుతున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాంగిటి అనసూయ, కమిషనర్ వెంకటయ్యజీవన్, డీఈతుల సత్యనారాయణ, ఎంపీడీఓ లక్ష్మీసింగ్, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఆర్ఐ సుకుమార్, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎం సహాయ నిధి కింద 15 మందికి మంజూరైన రూ.10.57 లక్షల చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పి.వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, జనార్దన్ పాల్గొన్నారు.

రూ. 15లక్షలు మంజూరు

అర్వపల్లి : కొమ్మాలలో సీసీరోడ్ల నిర్మాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ. 15లక్షల నిధులు మంజూరు చేశారని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కొమ్మాలలో రూ.10లక్షలు, మర్రిబావితండాలో రూ.5లక్షలు నిధులు మంజూరయ్యాయని, వీటితో ఆయా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు.

దాడి చేయడం తగదు

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి హేయమైన చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మా ట్లాడారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్ప డితే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఆయనతో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, కత్తుల నరేష్, ఆబటి రమేష్, ఉప్పుల లింగయ్య, నారాయణదాసు, పండు, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరం



మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

భానుపురి : 29రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ ఆర్.యుగంధర్‌గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాల్లో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం స్పందించి వెంటనే వారితో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, వెంకటేశ్వర్లు, రమణ, ఎల్లేష్‌నారాయణ, తేజశ్రీ, స్నేహలత, రాంబాబు, సయ్యద్ పాల్గొన్నారు.

రైతు భరోసాపై బీఆర్ఎస్ నాయకుల ఆందోళన



తుంగతుర్తి : రామన్నగూడెంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు డిమాండ్ చేశారు. రైతు భరోసా రూ.15వేలకు బదులు రూ.12వేలు ఇవ్వడాన్ని, రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోవడానికి నిరసనగా మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్, కస్తయ్య, యాదగిరి, అంజయ్య, రవీందర్ రెడ్డి, వెంకన్న, రామ్ రెడ్డి, యాదగిరి, నాగరాజు, సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి

తుంగతుర్తి : రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రైతులతో కలిసి కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, గాజుల యాదగిరి, అంగోతు నరేష్, కాంతమ్మ, రాములు, వీరనాయక్, సీన్యా నాయక్, బుర్రా దర్శనాయక్, బాలు, రవి, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పన్నుల వసూలు సరికాదు

నూతనకల్ : ఇళ్ల సర్వే పేరుతో అధికారులు ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ఇంటి పన్నులు కట్టిన వారిని మాత్రమే సర్వే పేరుతో ఫొటోలు దించుతున్నారని విమర్శించారు. సర్వే పేరుతో ఇంటి పన్నుల వసూళ్లు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బత్తుల విజయ్‌కుమార్, గాంధీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలి



శిక్షణలో పాల్గొన్న వార్డు అధికారులు

సూర్యాపేట : ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వార్డు అధికారులు ముందుండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీలో నూతనంగా ప్రభుత్వం నియమించిన వార్డు అధికారులకు ట్రైనింగ్ కార్యక్రమానికి మంగళవారం వారు హాజరై మాట్లాడారు. వార్డు అధికారులు చేయాల్సిన పనుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈయం కిరణ్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి, ఏఈ తిరుమలయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ప్రభ కుమార్, ఆర్ఓ మనోజ్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, బూర సతీష్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సమస్యలు పరిష్కారం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : విద్యా, ఉపాధ్యాయ ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యమవుతుందని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అధ్యక్ష, కార్యదర్శులు సంధ్యాల వినోద్, నల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ సంఘం ఎల్లవేళలా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందంజలో ఉంటూ కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మామిడి వెంకటయ్య, జమీల్‌షరీఫ్, గవాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రిష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి బి. కృష్ణయ్య, సీనియర్ నాయకులు ఎం. రాజశేఖర్, సత్యనారాయణ, సైదిరెడ్డి, నాగయ్య, శైలజ, బైరెడ్డి భద్రారెడ్డి, రాంరెడ్డి, శ్రీకాంత్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల బాధ్యత అధ్యాపకులదే..



నెమ్మికల్ కళాశాలలో మాట్లాడుతున్న భీమ్‌సింగ్

ఆత్మకూర్(ఎస్) : ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు బాధ్యత వహించాలని ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ అన్నారు. మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠ్యాంశాలు వారీగా ప్రతిరోజు స్లిప్ టెస్ట్ నిర్వహించి, విద్యార్థుల్లో శక్తిని పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గుణగంటి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు దశరథ, అశోక్, లక్ష్మయ్య, నాగార్జున, గురవారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న కోట గోపి

భానుపురి : జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సీపీఎం టూ టౌన్ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. సీపీఎం టూ టౌన్ కమిటీ సభ్యుడు బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న, ఏలుగు నరేష్, మున్నెర్ల వెంకన్న, శ్రీనివాస్, ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హమాలీల అక్రమ అరెస్టులు సరికాదు



చివ్వెంల : అరెస్టయిన సివిల్ సప్లయ్ హమాలీలు



తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు

చివ్వెంల : తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెన్నెపురి వెంకటేశ్వర్లు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, అమ్మయ్య, ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, కత్తుల లక్ష్మణ్, వీరన్న, రమేష్, రవి, వినోద్, దేవి, శివ, మధు, రమేష్, వర ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్ సుందర్ అన్నారు. హమాలీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల మంగళవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రభుత్వం హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. అరెస్టయిన వారిలో కార్మికులు ఎం.వెంకన్న, లక్ష్మయ్య, వీరస్వామి, అలిలయ్య, ఎల్లయ్య, సురేష్, రవి, రమేష్, వెంకన్న, హరికృష్ణ ఉన్నారు.

ఎస్సారెస్పీ కాలువ వద్ద రైతుల నిరసన



కాలువ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామ ఎస్సారెస్పీ కాలువకు గోదావరి జలాలు రావడం లేదంటూ రైతులు మంగళవారం కాలువ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ మైనర్ కాలువ నిర్మించినప్పటి నుంచి ఇంత వరకు ఎలాంటి మరమ్మతు చేయకపోవడంతో కంపచెట్లు, మట్టితో నిండిపోయి గోదావరి జలాలు తమ గ్రామానికి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువను మరమ్మతు చేయించాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా కాలువను మరమ్మతు చేయించి తమ పంటలకు గోదావరి జలాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కుంటిగొర్ల శ్రీను, అవిలేను, ఉప్పలయ్య, చిన్నలింగం, భద్రి, రాములు, లింగయ్య, జలేందర్, బుర్ర జానర్దన్, గంగరాజు, పి. శ్రీకాంత్, ఎం. శ్రీధర్, చందు, ఉపేందర్, వీరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రతి విద్యార్థి మొక్కు నాటి పెంచాలి

అర్వపల్లి : ప్రతి విద్యార్థి ఒక మొక్కనాటి పెంచాలని అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీదేవి కోరారు. జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎన్. ఇందుశ్రీ జన్మదినం సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో మొక్క నాటించారు. కార్యక్రమంలో పీడీ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్, ఉపాధ్యాయులు కె. వీరన్న, ఎస్. నాగయ్య పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

తుంగతుర్తి : ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు మంగళవారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి కాటూరి రామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలోని ఆలయంలో..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ధనుర్మాసోత్సవాలలో భాగంగా 23వ పాశురాన్ని అనుసరించి సింహాసనోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ కమిటీ ఎన్నిక

నూతనకల్ : మాదిగ ఉద్యోగుల మండల కమిటీని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు మల్లెపాక వీరయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా తాటిపాముల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఇరుగు సోమయ్య, కార్యదర్శి ఇరుగు యాదగిరి ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇరుగు ముత్తయ్య, ఉపాధ్యక్షుడిగా కొసర్ల అనిల్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల లలిత, మహిళా కార్యదర్శిగా నకిరేకంటి సరిత, కోశాధికారిగా చెరుకు నాగేందర్, సహాయ కార్యదర్శిగా పరశురాములు ఎన్నికయ్యారు.

స్వచ్ఛందంగా క్రీడాస్థలం మరమ్మతు

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో క్రీడాస్థలం కంపచెట్లు, జమ్మితో నిండి ఉండటంతో విద్యార్థులు ఆటలకు ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ పాఠశాల పీడీ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్ తానే స్వచ్ఛందంగా పాఠశాల ఆవరణలో కొంత భాగంలో సుమారు రూ. 15వేల ఖర్చుతో మట్టి పోయించి చదును చేయించారు.

హెల్త్‌కార్డులు జారీ చేయాలి

నూతనకల్ : ప్రభుత్వం పెన్షనర్లకు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. సీతారామయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీ నివేదికను అమలు చేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసం కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, బండు కృష్ణయ్య, ఎస్. సుదర్శన్‌రెడ్డి, మహ్మద్ ఇమామ్, రామస్వామి, రవీందర్‌రెడ్డి, కవకుంట్ల తదితరులు పాల్గొన్నారు.

కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామ శివారులోని సూర్యాపేట్ తు మెయిన్‌లో నిర్మించిన కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శిఖాలు జరిపారు. ప్రతి మంగళవారం ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.



స్వామికి అభిషేకం చేస్తున్న మహిళలు